కళలను ఆదరించు RNI APTEL/2013/52784 సమాజాన్ని సేవించు

# జాబిలి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 04 సంచిక : 03 పేజీలు : 36 మార్చి - 2016

వెల : 15/-

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



## వేకువ కోసం

ఫోకస్ :
పెరుగుతున్న అసహనం - జెఎన్‌యూ వివాదమే నిదర్శనం !
- పుట్టా పెద్ద ఓబులేసు

కథ : అగాధం
- సింగమనేని నారాయణ

యువలోకం : ఉగ్రవాదంపై యువత పోరు
- డా॥ తన్నీరు కళ్యాణ్ కుమార్

సందర్భం : మహిళా శక్తికి వందనం!
- జాన్ కెర్రీ

# గౌ॥ శ్రీమతి శిల్పా కాళేశ్వర్

చైర్‌పర్సన్

షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్, పెనుకొండ, అనంతపురము జిల్లా.

సాహితీ కళా సమాజ సేవలో భాగంగా నడుపుతున్న జాబిలి మాసపత్రికకు
కొత్త ఊపిరి పోసి, తెలుగుభాషా, సంస్కృతి వికాసం కోసం తమ వంతు సహకారం అందజేస్తూ
జాబిలి మాస పత్రికను నిరంతరం పాఠకుల చెంతకు చేరవేయడానికి వెన్నుదన్నుగా నిలబడి
జాబిలికి వెలుగులద్దిన దాతలందరికీ ఇవే మా శుభాకాంక్షలు...

## మా జాబిలి కిరణాలు

### గౌ॥ శ్రీ॥ విజయభాస్కర్‌రెడ్డి

ప్రముఖ చిత్రకారులు, సమాజసేవకులు,
శివసాయి మందిరం, గ్లోబల్ ట్రస్ట్, పెనుకొండ, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ ఆర్.కె. పట్టెం

సామాజిక వేత్త, పెనుకొండ, అనంతపురము (జిల్లా).

### గౌ॥ శ్రీ॥ డా॥ రాజేష్‌కుమార్ సురేష్

ప్రతిభా డెంటల్ హాస్పిటల్, పెనుకొండ, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ యు. శ్రీనివాసులు

ఛైర్మెన్, ప్రగతి విద్యాసంస్థలు, పెనుకొండ, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ కె.వి. మల్లికార్జున

కరస్పాండెంట్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్,
సోమందేపల్లి, అనంతపురము జిల్లా.

### కె. సునీల్ కుమార్

కరస్పాండెంట్, వశిష్ట భరద్వాజ్ కాన్సెప్ట్ స్కూల్,
పెనుకొండ, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ యం. సుభాష్ బాబు

అధ్యక్షులు,
ఆదరణ సేవా సంస్థ, హ్యూమన్ రైట్స్ అబ్జర్వర్స్,
సోమందేపల్లి, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ పండిత్ జాన్ ప్రియనాథ్

డిస్ట్రిక్ట్ డైరెక్టర్, హ్యూమన్ రైట్స్ అబ్జర్వర్స్, పెనుకొండ, అనంతపురము జిల్లా.

### గౌ॥ శ్రీ॥ రాజయోగిని డా॥ హేమలత సిస్టర్

ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం, పెనుకొండ, అనంతపురముజిల్లా.

### గౌ॥ శ్రీ ॥ డా॥ సి.అశోక్‌రెడ్డి & డా॥ ఎ.స్వాతి

అరవింద్ డయాబెటిక్ & డెంటల్ క్లినిక్ సెంటర్,
న్యూ హసనాబాద్ రోడ్డు, హిందూపురం, అనంతపురము జిల్లా.
సెల్ : 9849741104

### గౌ॥ శ్రీ జి.కలీముల్లా

ఛైర్మెన్ : మహమ్మద్ ఖమ్రుద్దీన్ ఆలీ గ్లోబల్ ట్రస్ట్,
పెనుకొండ, అనంతపురము జిల్లా.

### కె.వి. రామిరెడ్డి

కరస్పాండెంట్, ప్రభంజన్
APRS & నవోదయ కోచింగ్ సెంటర్,
మడకశిర రోడ్డు, పెనుకొండ, అనంతపురము జిల్లా.

# జాబిలి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 04
సంచిక : 03    పేజీలు : 36
మార్చి - 2016    రూ. 15 /-


## ఈ నెల జాబిలిలో...


**సంపాదకీయం**

**మహిళా సాధికారత**

**వ్యాసాలు**

ఫోకస్ : పెరుగుతున్న అసహనం జెఎన్‌యూ వివాదామే నిదర్శనం ! - పుట్టా. పెద్ద ఓబులేసు

ప్రత్యేకం : ఆకాశంలో... సగం ! - జాబిలి

ఉపాధ్యాయ లోకం : తరగతి గదిలో నైతిక విద్య - బోధించే పద్ధతులు - జ్యోతి కుమ్మ

యువలోకం : ఉగ్రవాదంపై యువత పోరు - డా॥ తన్నీరు కళ్యాణ్ కుమార్

ఆరోగ్యం : మంచి ఆరోగ్యం కోసం మనం ఏం చేయాలి ? - డా॥ అశోక్ రెడ్డి

సాహితి కెరటం : ఒక ఆత్మీయ కవితా కరస్పర్శ సౌభాగ్య - కృత్యాద్యవస్థ - డా॥ రాధేయ

నారీభేరి : మహిళ సంరక్షణకై చట్టాలు - జాబిలి బృందం

జాబిలివార్త : విజ్ఞాన వెలుగులు పంచిన విద్యావిజ్ఞాన ప్రదర్శన -

సందర్భం : మహిళా శక్తికి వందనం ! - జాన్ కెర్రీ

అధ్యాత్మికం: సహనంతో జీవన సాఫల్యం - రాజయోగిని డా॥ హేమలత సిస్టర్

**కథ**

అగాధం - సింగమనేని నారాయణ

దత్తత - సేకరణ

**బాలసాహిత్యం**

ఆశకు అంతెక్కడ ? - పున :కథనం : కలువకొలను సదానంద

అల్లరి రాజా - బాలగేయం

**కవితలు**

మార్పు - నిర్మల

జ్ఞానాస్త్రం - కట్టరాజు

మానవ శక్తి - ఎరుకలపూడి గోపీనాథరావు

మూడో తరం - డా ॥ ఎన్.గోపి

మెతుకు బంగారం - బి. రాములు




# మహిళా సాధికారత

మహిళలు సమాజానికి పట్టుకొమ్మలాంటి వారు. ఏ దేశంలో అయితే మహిళాభివృద్ధి జరుగుతుందో ఆ దేశం అన్ని రంగాలలో ముందుంటుందని చెప్ప వచ్చు ఆధునిక యుగంలో మహిళలు అన్ని విధాలుగా పురుషులను అధిగమిస్తున్నారు. అయితే ఇంకనూ అక్కడక్కడ మహిళలు బానిస సంకెళ్లలో బంధీలుగానే ఉన్నారు. మహిళా సాధికారత అంటూనే మహిళలను వంటింటి కుందేలుగా చేశారు. స్త్రీని ఒక ప్రచార వస్తువు చేసి, అడుగడుగునా మహిళను అంగడి బొమ్మ చేశారు. "ఎప్పుడైతే నడివీధుల్లో ఆడది అర్థరాత్రి ఒంటరిగా నడుస్తుందో, నాడు మన దేశంలో మహిళలకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించినట్లు !" అని గాంధీ అనేక సార్లు మహిళా స్వేచ్ఛా స్వాతంత్ర్యాల గురించి చెప్పాడు. ఇవన్నీ నేడు వేదికలమీద ఉపన్యాసాలలో కోడ్ చేయడానికి ఉపయోగిస్తున్నారు తప్పా, అమలయ్యే దిశగా అటు ప్రజానాయకులు కాని, ఇటు ప్రభుత్వాలు గాని చిత్త శుద్ధితో పనిచేయడం లేదు. కనీసం మన ఎర్ర బస్సులో మహిళలకై కేటాయించిన సీట్లు సైతం మహిళలకు దక్కడం లేదు. ఈ చిన్న ఉదాహరణ చాలు మన దేశంలో, మన రాష్ట్రంలో మహిళలకు ఎంత న్యాయం జరుగుతుందో... తమ హక్కులను ఎంతగా కోల్పోతున్నారో అని తెలపడానికి.

ప్రతినిత్యం అవమానాలు, మానభంగాలు, గృహహింసలకు బలిఅవుతూ ప్రతి క్షణం పురుషాధిక్య ప్రపంచంలో నలిగి నలిగి జీవిత బండిని మొండిగా లాగుతున్న పాడిఆవు - మహిళ. మహిళా సంగాలు రాజకీయప్రలోభాలకు లొంగ కుండ మహిళా సమస్యలపై ఇంకా బలంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైనది. దీనికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, నాయకులు సమిష్ఠిగా పోరాడి అవసరమైన చట్టాలను సైతం సవరించి, మహిళాభ్యున్నతికి నిస్వార్థంగా పనిచేయగలిగితే ఖచ్చితంగా మనం మహిళా సాధికారత సాధించవచ్చు.


రచయితల అభిప్రాయాలు, పత్రిక సంపాదకులతో ఏకీభవించబడవు. ముఖచిత్రం : వేకువ కోసం - విజయభాస్కర్

సంపాదకులు : పేరూరు మల్లిక | గౌరవ సంపాదకులు : జాబిలి జయచంద్ర 'చాంద్‌బాషా' | సహ సంపాదకులు : పి.రాజశేఖర్‌రెడ్డి, డి.రామన్న

Cell : 949199 0313, 9441508510, email : jabilitelugu@gmail.com

## పెరుగుతున్న అసహనం

# జెఎన్‌యూ వివాదమే నిదర్శనం !




"నూరుపూలు వికసించనీ, వేయి ఆలోచనలు భావాలు సంఘర్షించనీ మావో అన్నాడు శ్రీశ్రీ కాదు అంటారు" మహాకవి శ్రీశ్రీ. వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య భావజాల పరంగా సంఘర్షణ పెరిగేకొద్దీ.... సరికొత్త భావాలు ఆవిష్కరించబడి, సమాజం అభ్యుదయలోకం వైపు అడుగులు వేస్తుందని ఆయన విశ్వసించారు. అది వాస్తవం కూడా. నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా భావజాల సంఘర్షణ అధికమైంది. ఈ సంఘర్షణ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య ప్రజాసంక్షేమం కోసం పార్లమెంట్ వేదికగా జరిగితే ప్రజలందరూ సంతోషించేవారు. దానివల్ల సమాజానికి కూడా కొద్దో గొప్పో మేలు జరిగేది. కానీ సకల విద్యలకు నిలయమైన విశ్వవిద్యాలయాలు ఈ సంఘర్షణకు వేదికలు కావడం, దాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజకీయం చేయాలను కోవడంతోనే ఇప్పుడు చిక్కు వచ్చిపడింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేములకు జరిగిన అన్యాయం పైన చర్చ కొనసాగుతూ, ఆ సంఘటన ప్రజల స్మృతి పథాన్ని వీడక ముందే ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం వేదికగా ప్రభుత్వం మరో కొత్త వివాదానికి తెరతీసింది. ఫిబ్రవరి 9వ తేదీన ఉగ్రవాది అఫ్జల్‌గురు సంస్మరణ కార్యక్రమంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశారన్న ఆరోపణలతో వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘ నాయకుడు కన్హయ్య కుమార్‌పై దేశద్రోహనేరం కింద కేసుపెట్టి అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. భాజపా అనుబంధ విద్యార్థి సంఘం ఎబివిపి చెప్పిందే తడవుగా అందులో నిజానిజాల పాత్ర ఎంత అన్న దానిపై ఏ మాత్రం విచారణ చేయకుండా సాక్షాత్తూ దేశీయాంగ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వీయ పర్యవేక్షణలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి నాయకుడు కన్హయ్యపై ఏకంగా దేశద్రోహం కేసులు బనాయించడం ఒక అంకమైతే, కేసు విచారణ చేయడానికి అతనిని ఢిల్లీలోని పాటియాల కోర్టులో హాజరు పర్చేందుకు పోలీసులు తీసుకువచ్చినపుడు అతనిని దేశద్రోహిగా సంభోదిస్తూ న్యాయవాదుల ముసుగులో కొందరు దుండగులు అతనిపై దాడి చేయడంతో పాటు అక్కడున్న అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ఆఖరుకు మీడియా సిబ్బంది కూడా చేయిచేసుకోవడం మరొక అంకంగా చెప్పవచ్చు. దీనితో అసలు ఈ సంఘటనలో ఎవరు దేశద్రోహులు, ఎవరు దేశభక్తులు అన్న విషయంపై అంతర్జాతీయ స్థాయి చర్చ ప్రారంభమై అమెరికాకు చెందిన మేధావి నోమ్‌ఛామ్‌స్కీ వంటి వారు సైతం భారత ప్రభుత్వ తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. రెండు విద్యార్థి సంఘాల మధ్య గొడవను రాజకీయాల పేరుతో, కులాల పేరుతో, మతాల పేరుతో ఒక జాతీయ సమస్యగా సృష్టించడం ద్వారా ప్రజల నిజమైన సమస్యలను పూర్వ పక్షం చేస్తూ తమ పబ్బంగడుపుకోవాలనే వైఖరిని పాలకపక్షం ఇకనైనా విడనాడాలని దేశవ్యాప్తంగా ప్రజలందరూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు.



పుట్టా. పెద్ద ఓబులేసు,
సెల్ - 9550290047

**పెరుగుతున్న అసహనం**

ఫిబ్రవరి 9న అఫ్జల్ గురును ఉరితీసి మూడు సం॥రాలు పూర్తవుతున్న సందర్భంగా కొంత మంది స్వతంత్ర కాశ్మీర్ వాదులు సబర్మతీ హాస్టల్‌లో సాంస్కృతిక సాయంత్రం పేరుతో సభ జరుపుకోవడానికి అనుమతి తీసుకున్నారు. అయితే సభకు 15ని॥ల ముందు ఎ.బి.వి.పి ఫిర్యాదుతో దాన్ని రద్దు చేశారు. అయినా వారు సభ జరుపు కోవడానికే పూనుకొన్నారు. ఈ యూనివర్సిటీలో ఎన్నో సం॥రాలుగా విభిన్న అభిప్రాయాలు కల్గిన వారు భిన్న అంశాలపై చర్చల పేరుతో భావ సంఘర్షణ జరిగినా అది ఎన్నడూ భౌతికఘర్షణకు దారి తీయలేదు. కానీ తాము అనుకున్నది జరగలేదనే ఉద్దేశముతో ఈ సంఘటనలో ఎ.బి.వి.పి. సభ నిర్వాహకులపై దాడికి పూనుకుంది. ఆ విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులతో పాటు, అధ్యక్షుడు కన్హయ్యకుమార్ ఘర్షణ నివారించేందుకు అక్కడికి వచ్చారు. దానికి కన్హయ్యను అభినందించాల్సిన అవసరం ఉంది. తరువాత వారంతా అక్కడి నుండి ఊరేగింపుగా గంగాడాభా (ప్రాంగణంలోనే చర్చలకూడలి) వద్దకు వచ్చారు. అక్కడే కన్హయ్య కుమార్ ప్రజాస్వామిక హక్కులు, సామాజిక న్యాయం, మతోన్మాదప్రమాదం గురించి ఉపన్యసించారు. ఎక్కడా జాతి వ్యతిరేక నినాదాలు చేయలేదు. ఈ




ప్రసంగం యూట్యూబ్‌లో లభ్యమౌతోంది. ఎవరైనా పరిశీలించవచ్చు. కానీ తాము అనుకున్నది జరగలేదన్న ఉద్దేశ్యంతో బిజెపి, ఎబివిపి నాయకులు స్థానిక ఎంపీని తీసుకెళ్ళి కన్హయ్య కుమార్ పై రాజద్రోహం నేరం కింద కేసు పెట్టి అరెస్ట్ చేయించారు. ఇదీ ఈ సంఘటనకు నేపథ్యం. పైన జరిగిన సంఘటనను పరిశీలించినపుడు బిజెపి, ఎబివిపి నాయకుల అసహనాన్ని, ఓర్వలేనితనాన్ని మనం గమనించవచ్చు. ఒకవేళ వారునిజంగా దేశభక్తులైతే ఎవరైతే జాతివిద్రోహం, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశారో వారిని అరెస్ట్ చేయకుండా, గొడవను నివారించడానికి వెళ్ళిన కన్హయ్య కుమార్ బృందంపై కేసులు ఎందుకు నమోదు చేశారు? అసలు ఈ మీటింగ్‌కు కన్హయ్య కుమార్‌కు ఎలాంటి సంబంధం లేదు, ఆయన ఆ మీటింగ్‌ను ఆర్గనైజ్ చేయలేదు, ఆ మీటింగ్‌లో ఎలాంటి ఉపన్యాసం ఇవ్వలేదు, రెచ్చగొట్టలేదు? మరి దేని ఆధారంగా ఆయనపై రాజద్రోహనేరం మోపారో ఏలినవారికే తెలియాలి. మరొక ఆశ్చర్య కరమైన విషయం ఏంటంటే కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, స్మృతి ఇరానీలు కూడా కన్హయ్య రాజద్రోహనేరం కేసును వెనకేసుకురావడం. హోంమంత్రి ఏకంగా లష్కరే తోయిబా అధినేత హఫీజ్ సయీద్‌కు, జెఎన్‌యూతో సంబంధం ఉందని చెప్పేందుకు ఒక ట్వీట్‌ను సాక్ష్యంగా చూపిస్తూ శతవిధాలా ప్రయత్నించారు. కానీ అది నకిలీ ట్వీట్ అని తేలింది. పోనీ ప్రభుత్వం కన్హయ్య దేశద్రోహ నినాదాలు చేశారంటూ విడుదల చేసిన వీడియో అయినా నిజమైనదనుకుందామంటే అందులోని ధ్వని, దృశ్యసంకేతాలకు సంబంధమే లేదు, అది మార్ఫింగ్ చేసినట్లు స్పష్టంగా తెలుస్తోందని నిపుణులు వ్యాఖ్యనిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజీ అందించిన "జీ న్యూస్" ఛానెల్ మోడీ ప్రభుత్వం పై తన భక్తిని చాటుకోవడమే ధ్యేయంగా పనిచేస్తోందని, స్వతంత్రంగా వ్యవహరించే విధానం కనుమరుగౌతోందని ఆ ఛానెల్‌కు చెందిన "విశ్వదీపక్" అనే జర్నలిస్ట్ ఏకంగా తన ఉద్యోగానికి రాజనామా చేశారు. ఎ.బి.వి.పికి చెందిన ముగ్గురు పదాధికారులు కూడా జెఎన్‌యూ వ్యవహారంపై వారి యూనియన్‌ను నిరసిస్తూ రాజీనామా చేయడం గమనార్హం. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం తాను



# మార్పు

- నిర్మల

అమ్మ గోరుముద్దలు తినిపించే గోములో
చందమామ ఎంత ముద్దొచ్చేదని
ఇప్పుడు వెన్నెలంతా వేడి సెగలు విసురుతుందేం
నువ్వేమీ మారలేదులే జాబిలి
నేనే విరహంలో పడ్డానేమో

చిన్నప్పుడు చినుకులెంత వెచ్చగా ఉండేవో
కాగితప్పడవల హుషారులో
పాడువాన బట్టలంతా తడిపేస్తుందని ఒకటే చిరాకు
ఇప్పుడు
నీ తప్పేమీ లేదులే మేఘమాల
నేనే సంపాదనలో పడ్డానేమో...

కవిత

నూనూగు మీసాల నూత్న యవ్వనంలో
అద్దంలో ప్రతిరూపమెంత మురిపించేదో
హెచ్చరికేదో వినబడుతున్నట్టు ఉలికిపాటు
నీ దత్సమేమీ తగ్గలేదులే దర్పణమా
నేనే నలబైలో పడ్డానేమో

పల్లె పక్కకెళ్తే పొలంగట్టూ మామిడితోపూ పలకరించేవి
ప్రేమగా
సిటీ వైపు సినిమాలు, షికార్లు తెగ ఊరించేవి ఆశగా
ఇప్పుడు
చిరిగిన బట్టలు చితికిన బతుకులు
సగటు మనుషులు వెగటు నవ్వులు...
నేనే ఆలోచనలో పడ్డానేమో

మొదట్లో కొత్తగా వింతగా ఆ తర్వాత కవ్వింతగా
ఇప్పుడేమో...
ప్రపంచమా.. మారింది నువ్వా నేనా అన్న ప్రశ్న నన్నే
నిలదీస్తుందని తెలుసుకాని...
ఒక్క మాట !

నువ్వు హద్దుల్ని చెరిపేసి అనంతంగా విస్తరిస్తూనే
ఉన్నావ్
నేను నీడల్ని తరిమేసి అంతరాళ్ళోకి ఒడుగుతునే ఉన్నా !
ఒప్పుకోవుగానీ
నువ్వో దిశగా నేనో దిశగా పయనిస్తూనే ఉన్నాం
కనురెప్పకొట్టి తెరిచిన ప్రతిసారి నీలో విచ్చే వింతలు
ఊపిరి పిల్చి వదిలే ప్రతి నిశ్వాసకూ నాలో నిండే
శూన్యాలు
నీకు తెల్లవారదు
నాకు చీకటి పడదు... !!

పట్టుకున్న కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా వ్యహరించడం శోచనీయం.

**యూనివర్సిటీలలో రాజకీయాలా...!**

యూనివర్సిటీలలో వివిధ విద్యార్థి సంఘాల మధ్య భావ సారూప్యత విషయంలో అనేక తారతమ్యాలు ఉంటాయి. నిజానికి అవి అనివార్యం కూడా. అయితే వీటి మధ్య విద్యార్థి సంఘాల ముసుగులో రాజకీయ నాయకులు వేలుపెట్టడంతోనే వస్తోంది చిక్కంతా, నిజానికి దేశద్రోహనినాదాలు చేసిన వారిని తప్పకుండా శిక్షించాల్సిందే, అయితే ఆ ముసుగులో రాజకీయ పక్షాలు తమస్వీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం యూనివర్సిటీలలో తలదూర్చవద్దని విశ్వవిద్యాలయాల్లోని సాధారణ విద్యార్థులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.



జె.ఎన్.యూ ఘటన నేపధ్యలో ఒకసారి విదేశాలలోని వివిధ యూనివర్సిటీల రాజకీయ చరిత్రను, కాశ్మీర్‌లోయలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. 1933లో ప్రతిస్థాత్మక ఆక్స్‌ఫర్డ్ (బ్రిటన్) విశ్వవిద్యాలయంలో ఒక చర్చ జరిగింది. "ఎట్టిపరిస్థితుల్లోనూ రాజుకుగానీ, దేశానికి గానీ మద్దతుగా ఈ సభ పోరాడదు. అన్న తీర్మానంపై జరిగిన చర్చ అది". అత్యధికులు ఆ తీర్మానానికి మద్దతునిచ్చారు. ఇది బ్రిటీష్ అధికార వర్గాలను తీవ్రంగా కలవరపరిచింది. జ్యాతి వ్యతిరేకులకు, కమ్యూనిస్టులకు ఆక్స్‌ఫర్డ్ నెలవైపోయిందని గగ్గోలు పెట్టారు. అయినా ఏ ఒక్కరి మీద రాజద్రోహ నేరాన్ని మోపలేదు. అలాగే 1960వ దశకంలో అమెరికా విశ్వవిద్యాలయాలలో "వియత్నాం యుద్ధానికి" వ్యతిరేకంగా నిరసన వెల్లువెత్తింది. ఇక్కడ కూడా ఏ ఒక్కరిపైనా దేశద్రోహనేరం మోపలేదు. ఇక అఫ్జల్ గురుకు మద్దతు నివ్వడం దేశద్రోహమైతే జమ్మూకాశ్మీర్‌లోని సగం మంది మంత్రులు దేశద్రోహుల కిందే లెక్క. ఎందుకంటే అక్కడ పి.డి.పి-బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. అక్కడి పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అఫ్జల్ గురుకు ఉరి శిక్ష విధించడం అప్రజాస్వామిక మరియు న్యాయానికి విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించింది. అఫ్జల్‌ను న్యాయ విరుద్ధంగా ఉరి తీశారని అక్కడి కాశ్మీరీ యువజనులు భావిస్తుంటే వారిలో ఆ అభిప్రాయాన్ని తొలగించేందుకు రాజకీయ చర్చను ప్రారంభించాలి, అంతే గాని అఫ్జల్ విషయంలో దేశంలోని మిగిలిన ప్రాంతాల వారితో పోలిస్తే భిన్నమైన వైఖరిని కలిగియున్నరని కాశ్మీరీ యువతను జిహాదీలుగా ముద్ర వేస్తే అది తప్పుకాదా ? ఇదే విధంగా చూస్తే మహాత్మా గాంధీ హంతకుడు గాడ్సేను అనేక మంది బి.జె.పి, ఆరెస్సెస్ వంది మాగధులు దేశభక్తుడుగా కొనియాడుతున్నారు. మరి వారినేం చేయాలి. గాడ్సేను సమర్థించడం జాతివ్యతిరేక చర్యగా చూడాలా, వద్దా? జాతీయవాదం నిర్వచనాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా మారతాయా?

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ...!**

పై వ్యవహారాన్నంతా నిశితంగా పరిశీలించినట్లయితే తమ ప్రభుత్వ పాలనావైఫల్యాలను నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే విద్యార్థుల మధ్య జరిగిన గొడవను దేశానికేదో ఉపద్రవం జరగబోతున్నట్లు ప్రస్తుత ప్రభుత్వం అభివర్ణిస్తోందని పలువురు విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కూడా హెచ్.ఆర్.డి. మంత్రి స్మృతి ఇరానీ హెచ్.సి.యూ, జె.ఎన్.యూ వివాదాలపై అన్నీ అసత్యాలు, అర్ధసత్యాలే మాట్లాడూతూ జెఎన్‌యూ పరిణామాలను త్వరలో బెంగాల్‌లో జరగబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఉపయోగించుకున్నారు తప్ప కన్హయ్య అరెస్ట్‌లోని నిజానిజాలను రవ్వంతైనా స్పృశించలేదు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ "అచ్ఛేదిన్ ఆయేగా" అంటూ ప్రజలపై హామీల వర్షాన్ని కురిపించారు. నల్లధనాన్ని తిరిగి దేశానికి రప్పిస్తామన్నారు. " మేక్ ఇన్ ఇండియా" అంటూ ఎంత గొప్పగా ప్రచారం చేసినా ఆశించిన పెట్టుబడులు తీసుకురాలేక పోయారు. పోనీ కంపెనీల కోసం ప్రవేశ పెడదామనుకున్న సంస్కరణలైనా సజావుగా పట్టాలకెక్కాయా అంటే అదీ లేదు. కాంగ్రెస్ సహాయ నిరాకరణతో జి.ఎస్.టీ బిల్లు అటకెక్కింది. జి.డి.పీ. వృద్ధిరేటును కాకి లెక్కలతో కృత్రిమంగా పెంచి చూపారు. మోదీ మానసపుత్రిక స్వచ్ఛ భారత్ కూడా కేవలం ఫోటోలకే పరిమితం కావడం లాంటి అంశాల పై దేశంలోని వివిధ వర్గాలు తమ ప్రభుత్వాన్ని ఎక్కడ నిలదీస్తాయోనన్న భయంతో ఇలాంటి చౌకబారు చర్యలకు ఒడిగడుతోందని మేధావులు చెబుతున్నారు. చివరిగా - సుప్రీం కోర్టు అనేక తీర్పుల్లో (1962 కేదర్‌నాథ్ కేసు నుండి 2015 శ్రేయా సింఘాల్ కేసు వరకు) ప్రత్యక్షంగా హింసాత్మక చర్యలకు రెచ్చగొడితే తప్ప నినాదాలివ్వడం, ఉపన్యాసాలు చేయడం దేశ ద్రోహనేరం ఐ.పి.సి. సెక్షన్ 124-ఏ కిందకు రాదని తీర్పు నిచ్చింది. కన్హయ్య నేరం చేసినట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదు, కాబట్టి ఇప్పటికైనా పిచ్చుకల పై బ్రహ్మాస్త్రం వేసే చర్యలు విడనాడాలి. జాదవ్‌పూర్ యూనివర్సిటీలోలాగా, విశ్వవిద్యాలయాలలో ఏవైనా సమస్యలు తలెత్తితే పరిష్కరించే బాధ్యతను ఆయా యూనివర్సిటీల పాలకులకే అప్పగించాలి. యూనివర్సిటీలపై కర్రపెత్తనం విడనాడాలి. కాదని ముందుకు వెళితే గతంలో ఇలాంటి ప్రభుత్వాలు ఎన్నో చరిత్రలో కలిసిపోయాయని గుర్తుంచుకోవాలి.

**కొస మెరుపు :** కన్హయ్య పై ప్రభుత్వ నిందారోపణలు పటాపంచలు చేస్తూ ఢిల్లీ హైకోర్ట్ మార్చి 2న బెయిల్ మంజూరు చేయడం గమనార్హం. ఇకనైనా ప్రభుత్వం కన్హయ్య పై మోపిన కేసును వెనక్కు తీసుకొని తన తీరును మార్చుకోవాలని మేధావులు సూచిస్తున్నారు.





# అగాధం

- సింగమనేని నారాయణ

**అస్తమిస్తున్న సూర్యకిరణాల వెలుగులో, అస్తమించబోతున్న వేరుశనగ పైరును చూస్తూ నిర్లిప్తంగా నిట్టూర్చినాడు రామప్ప, మొవ్వకుళ్లు తెగులుతో నల్లబడి, గిడసబారిన వేరుశనక్కాయలను చూస్తుంటే, అతని కడుపులో దేవినట్లయింది. ఇరవై ఎకరాల్లో వేసిన ఆరుబస్తాల విత్తనాలూ, మందుల ఖర్చులూ, కూలీనాలీ ఖర్చులూ, చేసిన అప్పులూ కళ్ళముందు మెదలుతుంటే అతని శరీరంలో చిన్న వణుకు లాంటిది ప్రారంభమైంది. ఎన్నాళ్లుగానో కూడగట్టుకున్న ధైర్యమంతా ఒక్కసారిగా క్రుంగిపోయినట్లు భారంగా నిట్టూర్చినాడు.**

ఇది వరుసగా నాలుగో ఏడు – వేరుశనగ పంట చేతికి చిక్కక ! మూడేళ్ల కిందట ఎర్రగొంగళి నాటుకు పైరంతా కాల్చినట్టు నల్లగా కాలిపోయి పెట్టుబడి కాదు కదా, కూలివాళ్ళకు యిచ్చిన కూలి మొత్తం కూడా వెనక్కురాలేదు. రెండేళ్ళ కింద, తీరా పంట చేతికొచ్చే సమయంలో, 15 రోజుల పాటు జడిపట్టుకొని, నీరు కాయపడి, నాసిరకం విత్తనంతో ఔటన్‌రాక సగం పంట కూడా చేతికి చిక్కలేదు. నిరుడు సరేసరి – విత్తనం వెయ్యటమే ఆలస్యం – ఆ తర్వాత వచ్చిన దొంగ వానలన్నీ రైతుని మోసం చేసి నెత్తిన గుడ్డ వేసుకొనేలా చేసినాయి. ఇప్పుడు చూస్తే ఇదేదో కొత్త రోగమట–మొవ్వకుళ్ళు తెగులట దీనిపేరు. అదేదో మనుషులకొచ్చే ఎయిడ్స్‌లాంటి వ్యాధి అని కొడుకు చెపితే అప్పుడర్థమయింది ఈ సారి ఇంతే అని !

రామప్ప చేన్లో నుంచి బయటపడి ఊరివైపు నడక సాగిస్తున్నాడు. అతడు కాళ్లను భూమి బలంగా అదిమిపట్టుకున్నట్లు, అడుగుతీసి అడుగు నెమ్మదిగా వేస్తున్నాడు. అతని ఆలోచనలు కదిలించిన కందిరీగ తుట్టెలాగా అతన్ని కమ్ముకొని కాటువేస్తున్నాయి. తాను ఎక్కడికక్కడ, ఈ మూడేళ్ళ కాలంలో చేసిన అప్పులన్నీ ఆగి ఆగి గుణించుకుంటున్నాడతను ! బ్యాంక్‌లో చేసిన అప్పుల సంగతి అలా పక్కకు పెట్టినా, రెండు నుండి నాల్గు రూపాయల వడ్డీతో తెచ్చిన రకరకాల అప్పులన్నీ అతని కంఠాన్ని సలుపుతుండగా గిజగిజలాడుతూ వంకర్లు పోతున్నాడు రామప్ప

చేసిన అప్పులన్నీ విత్తనాలకూ, ఎరువులకూ, మందులకూ కలిపి నాగయ్య దగ్గర తెచ్చిన మొత్తం నలభైవేలే అయినా, వడ్డీలు కలిపి కలిపి, తిరిగి తిరిగి రాయగా రాయగా ఇప్పటికీ ఈ మూడేళ్లలో ఎనభై దాటింది. సత్రాల రామలింగయ్య వంద, రెండు వందలూ, ఇలా చేబదుళ్ళు ఇచ్చి ఇచ్చి పదివేలకు పత్రం రాయించుకొని రెండేళ్ళు దాటింది. సుబ్రహ్మణ్యంకు పదెకరాల ఎర్రగురుగుశేను ఆయకం పెట్టి తెచ్చుకొన్న ఇరవైవేలూ, ఇప్పుడెంతయిందో తలచుకోవడానికి భయంగా ఉంది. ఇవిగాక టౌన్లో బట్టల షాపులో, కిరాణా అంగళ్ళలో, ఎరువుల అంగళ్ళలో చేసిన బాకీలు నోటిలెక్కలతో చెప్పటానికి వీల్లేనివి – వీటిలో సగ భాగం కూడా ఇంట్లో తెలీవు. దాదాపు అరవై శాతం పైగా ఇప్పటికే నాశనమైపోయిన పైరు, ఏ అవసరాలను, ఏ అప్పుల్ని తీర్చగలుగుతుంది ? నన్ను తీర్చటం తప్ప అని, బయటికి బిగ్గరగా అనేసినాడు రామప్ప.

“ఏంది బావా ! గట్టిగా మాట్లాడుకుంటా వుండావు పిచ్చోడిలాగా” అని వెనకాల వస్తున్న రామక్రిష్ణప్ప హెచ్చరిస్తే, ఆగి వెనక్కు చూసినాడు రామప్ప. తన పక్కకు వచ్చి నిలబడ్డ రామక్రిష్ణప్ప వైపు కేవలం వెర్రి చూపులు చూస్తూండిపోయినాడు రామప్ప.

“మోనోక్రోటోఫాస్ మండలంలో ఇస్తుండారంట. మీ వాడిని పంపించినావా” అని అడిగినాడు రామక్రిష్ణప్ప. రామప్ప ఈ లోకంలోకి వచ్చిన వాడిలాగా తల విదిలించుకొని “మొన్నా పొయ్యినాడు, నిన్నా పొయ్యినాడు. ఈ పొద్దూ పొయ్యినాడు. పంటంతా పాడైపోయినంక ఎవుడికి కావల్లంట ఆ పాడుమందు – వద్దురా అని చెప్పినా వినకుండా ‘ఇప్పటికి కాకపోయినా, మడికన్నా పనికొస్తుంది గదా అని వెళ్ళినాడు వాడు’ అని వివరణ ఇచ్చుకుంటున్నట్లు చెప్పినాడు రామప్ప.

“మొత్తానికి గవర్నమెంటుకు బుద్ధి లేదా బావా ! ఈ తెగులుకు మందుకొట్టి లాభం లేదని సైంటిస్టులెవరో చెప్పినా యాల ఇవ్వల్ల–రైతులందర్నీ మండలాల చుట్టూ యాల తిప్పుకోవల్ల – దానికి బదులు పనికొచ్చే విత్తనాలేవన్నా సరఫరా చేస్తే మంచిది గదా” అని పాఠంలా ప్రారంభించాడు రామకృష్ణప్ప.

ఈ రామకృష్ణప్పకు ప్రపంచమంతా తెలుసు. ఏం చేస్తాం పాపం – చదువూ, సంధ్యా వుండి ఉద్యోగం సద్యోగం లేక ఉన్నవూర్లో నాలుగెకరాలను మెడకు కట్టుకొని

బక్క ఎద్దులా బతుకు ఈడుస్తున్నాడు అనుకొని చింతించినాడు రామప్ప, పాపం అని పెదాలు చప్పరిస్తూ..

“గవర్నమెంటునని కూడా లాభం లేదు బావా ! మొదట కలెక్టర్ కూడా, ఈ దశలో మందు పనికి రాదని అన్ని రాజకీయ పార్టీలనీ

ఒప్పించినాడు. తీరా మరుసటి రోజే ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ మందు పంపిణీ చేయాల్సిందే అని గట్టి పట్టుపట్టి ఒప్పించినాయి. ఈ పార్టీలన్నీ తామంతా రైతుల పక్కన వుండామనరి నిరూపించుకొనేందుకు చేసిన పని ఇదంతా – రైతులందరికీ ఆశపెట్టి, మండలం చుట్టూ తిప్పించుకొనేలా చేసినారు వీళ్లంతా, పనికొచ్చేది కాదు, పారేసేదీ కాదు ఈ మందు. మన వాళ్ళు చేసే నిర్వాకం ఇట్లా ఉంటుంది బావా "! అంటూ చెపుతూనే వున్నాడు రామకృష్ణప్ప.

"అయితే ఈ పొద్దన్నా ఆ మందు ఇచ్చి ఉంటారంటావా క్రిష్ణన్నా!!. అనడిగాడు ఆత్రంగా రామప్ప.

"ఇంకా యీకపోతే గౌబ పగలగొడతారు – పదపద చీకటిపడింది" అంటూ గబగబా నడిచాడు రామకృష్ణప్ప.

ఇంటికి రామప్పచేరేసరికి బాగా చీకటిపడిపోయింది. పెద్దకొడుకు నాగరాజు వాకిట్లోనే ఎదురైతే "ఈ పొద్దన్నా మందు ఇచ్చినారా" అని అడిగాడు.



"నిన్నంతా సాయంత్రం దాకా రాస్తారోకో చేసినాము కదా – ఆ దెబ్బకు కలెక్టర్, ఎస్పీ, ఆర్‌డిఓ, అంతా దిగబడినారు. తెల్లారేసరికల్లా మందు స్టాకు దింపినారు" అన్నాడు విజయోత్సాహం లాంటిది మొహంలో తొణికిసలాడుతుండగా !

"మనకెంత ఇచ్చినారు" ఆదుర్దాగా అడిగాడు తండ్రి. "రెండు లీటర్లు ఇచ్చినారు. అయినా ఇప్పుడు మనకేం పనికొస్తుంది" అన్నాడు కొడుకు. "ఇంతకూ ఇంటికన్నా తెచ్చినావా లేదా" అనడిగాడు రామప్ప జీరగొంతుతో, "తెచ్చినా కానీ రేపు పాలకొండ సుబ్బరాయుడికివ్వల్ల – నన్నూరు ఇప్పించుకుండా, చీనాతోటకు కొట్టుకుంటాడంట" అంటూ బయటకెళ్లినాడు నాగరాజు.

ఆ రాత్రి పదకొండు దాటినా నిద్రపట్టలేదు రామప్పకు. బావిలో నీళ్లు లేకపోతే బోర్ వేయించి సబ్‌మెర్సిబుల్ ఫిటప్పు చేయించిన ఆర్నెల్లకే బోర్ ఎండిపోయి ఆ అప్పు ఇంకా నెత్తిమీద కత్తిలా ఒకవైపు వేలాడుతూనే ఉంది. అదికాకనే రకరకాల అప్పులు లక్షన్నర దాటినాయి. ఈ పంటలిక పండవు – ఈ అప్పు ఇక తీరదు ఈ భూముల్ని అమ్మినా ఎవ్వరూ కొనరు.

ఇలా చింతలు చేసి చేసి, అర్ధరాత్రి కావస్తుండగా మంచం దిగినాడు రామప్ప మెల్లగా అడుగులు వేసుకుంటూ బయటకు వచ్చి పక్కనే వున్న పసుల కొట్టంలోకి నడిచినాడు. పసులు గాటిమీద నిలబడి అట్టువ మీద అట్టూ ఇట్టు చూసినాడు. మామూలుగా పురుగుల మందులు పెట్టే గూట్లోనే తళతళ తెల్లగా మెరుస్తూ కన్పించినాయి మోనోక్రోటోఫాస్‌లు. ముందుకు వంగి, ఒకదాన్ని తీసుకొని గట్టిగా చేతుల్లో పట్టుకొని కిందికి దిగినాడు రామప్ప.

# జ్ఞానాస్త్రం

– కట్ట రాజు

కవిత

కాలేజికి చదువనికే పోతున్న బిడ్డా
జర జాగ్రత్త కొడుకా
అల్లరి చిల్లరగా తిగరబోకు
అడ్డదారిలో నడువబోకు...
కూటికి లేనోళ్ళము బిడ్డ....
బలిసినోడి సాటికి రానోళ్ళము కొడుకా..
వందల మందిని దోచినోడు దొరయే
ఒకరిదగ్గరికి అప్పులిచ్చి దేవుడాయే...
ధనహంకారంతో దండించిన వాళ్లను చూసిన బిడ్డా..
బడికి వెళ్ళినప్పుడు తోటి పిల్లలు కులం, పేదరికం
పేరుతో హేళన చేశారని నావళ్ళో తలబెట్టి ఎడ్చినావు
బిడ్డా...
కాలం మారుతుంది కష్టాలు తీరుతాయని నీ తల నిమిరి
ఓదార్చాను కొడుకా..
నిన్న మీటింగ్‌లో విన్న బిడ్డ
ప్రపంచ మతవాదులంత
కుల విభజన చేశారంట ఏనడో..
మతం నమ్మకమనే మతస్తాన్ని...
మనషులపై సాధించారంట ఆనాడే...
గా మత మత్తులోనే ప్రజల ప్రాణాలు తీనే పిశాచులుగా
మారారంట కొందరు, గాళ్ళతోటి దోస్తి నీవు చేయాకు
బిడ్డా..
మత తత్వం వద్దంన్నందుకే
'సోక్రటీస్' హతుడయడంట
కుల వ్యవస్థ నిర్మూలన అంటేనే ఎందరో మాడి మసైరంట
బిడ్డ..
రెక్కలు ముక్కలు చేసి కన్న కష్టం జేసి, కడుపు కట్టుకుని
నీ చదువులకు పైసలను కూడబెట్టి,
పై చదువులకు పట్నం పంపుతున్న బిడ్డా..
ఉన్నత విద్య నేర్చి ప్రయోజకుడివి కావాలి కొడుకా..
కుల మతాల పేరుతో అవమాన పరిచిన..
అగ్రహం పొందక అవమానలను భరించుబిడ్డా...
ఆత్మహత్యకు పాల్పడి కన్నపేగుకు కడుపు కోత
మిగల్చాకు కొడుకా..
సమానత్వాలు సాధించే
'జ్ఞానాస్త్రం' చదువుల తల్లి వడిలోనే ఉందంట బిడ్డ
జ్ఞానస్త్రన్ని సాధించుకొడుకా..



# ఆకాశంలో... సగం !

**- జాబిలి**

అమ్మగా అనురాగం పంచితే
ఆలిగా నీలో సగం అవుతుంది.
అక్కగా చెల్లిగా ప్రతినిత్యం
నీ వెంట నీడై ఉంటుంది.
జీవన సమరంలో
గెలుపు ఓటమిలో...
ప్రతిచోటా ప్రతిక్షణం ఆమె
ప్రకృతి పరిణామానికి ఆదిగురువు.
సృష్టికి మూలకారణం.
మానవ జీవితంలో
ఆదినుండి ఆద్యంతం వరకు ఆమె..
ఆమె లేని లోకం లేదు..
ఆమె లేని జీవితం లేదు..
ఆమె.. ఆకాసం లో సగం

అలాంటి మహిళకు ఈ ప్రపంచం ఎంతో రుణ పడివుంది అందులో భాగంగానే ఏటేటా మహిళా దినోత్సవం జరిపి ఆమె త్యాగనిరతిని ప్రపంచమంతా చాటుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి ఏడాది మార్చి ఎనిమిదో తేదిన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీ. దేశం, జాతి, భాష, రాజ్యం, సాంస్కృతిక భేదభావాలకు తావులేకుండా మహిళలందరూ ఒకచోటచేరి ఉత్సవాన్ని ఘనంగా చేసుకుంటారు. చరిత్రను అనుసరించి సాధికారత సాధన దిశగా మహిళలు పోరాటానికి అంకురార్పణ చేశారు. ప్రాచీన గ్రీకురాజ్యంలో లీసిస్ట్రాటా పేరుగల మహిళ ఫ్రెంచి విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్సీ మహిళలతో కూడిన సమూహం ఒకటి ఇదే రోజు వెర్సైల్స్‌లో ఒక ఊరేగింపును నిర్వహించింది. యుద్ధం కారణంగా మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ వారు ఊరేగింపు జరిపారు. 1909, ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికాలో మహిళా దినోత్సవం జరిగింది. 1910లో కొపెన్‌హెగన్‌లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో లక్షలాది మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. మతాధికారం, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత, కార్యక్షేత్రంలో వివక్ష నిర్మూలన తదితర డిమాండ్ల సాధనకు మహిళలు ఈ ర్యాలిలో పాలుపంచుకున్నారు. 1913-14 మధ్యకాలంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో శాంతిని స్థాపించాలని కోరుతూ ఫిబ్రవరి నెలాఖరు ఆదివారం రష్యా దేశపు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఐరోపా అంతటా యుద్ధ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు చోటుచుసుకున్నాయి. 1917 సంవత్సరం వరకు జరిగిన ప్రపంచ యుద్ధంలో రష్యాకు చెందిన రెండు లక్షలకుపైగా సైనికులు మరణించారు. ఆహారం, శాంతిని కోరుతూ ఇదే రోజున రష్యా మహిళలు హర్తాళ్ కార్యక్రమం చేపట్టారు. తమ ఉద్యమాలు, పోరాటాలతో రష్యా మహిళలు ఓటుహక్కును సాధించుకున్నారు. మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో ప్రతియేటా మార్చి 8న విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

యత్ర నార్యంతు పూజ్యంతు, రమంతే తత్ర దేవతా... ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఆనందంతో నిలుస్తారు. వేదకాలంలో స్త్రీ పురుష భేదం అంతగా కనిపించదు. రాణిరుద్రమ, దుర్గావతి, చాంద్ బీబీ, పల్నాటి నాగమ్మ వంటి స్త్రీ మూర్తులు రాజకీయంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. భూమి తల్లి, గోమాత, గంగామత, భారతమాత అన్నింటిలో మాతృమూర్తిని పూజించుకునే విశిష్ట లక్షణం మన భారతీయ సంస్కృతిలో కనిపిస్తుంది. భారతీయ స్త్రీ ప్రపంచ స్త్రీలందరికీ ఆదర్శవాదిగా నిలుస్తోంది. రాజకీయ వేత్తలుగా, శాసనకర్తలుగా, శాస్త్రవేత్తలుగా, విమానచోదకులుగా, అంతరిక్షంలో వ్యోమగాములుగా, న్యాయవాదులుగా, వైద్యులుగా అన్ని రంగాల్లో స్త్రీలు ముందడుగు వేస్తున్నారు. అయితే, ఈ మార్పు సరిపోదు.. మహిళా లోకానికి చీకటి ఇంకా తొలిపోలేదు. ఈ చీకట్లను తొలగించే దిశగా.. ఇటీవలి కాలంలో మహిళాలోకానికి స్ఫూర్తిదాయకంగా ఎదుగుతున్న మాట వాస్తవమే అయినా.. అది కొద్దిశాతం మాత్రమే. ఇప్పటికీ పురుషాధిక్యత సమాజంలో ఆడవారు అవస్థలు పడుతూనే వున్నారు. ఆడవారు అర్ధరాత్రి ఎలాంటి భయం లేకుండా తిరగగలినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం అని జాతిపిత మహాత్మాగాంధీ పలికినా.. దేశాభివృద్ధిని ఆ దేశంలోని మహిళల పరిస్థితిని గమనించి తెలుసుకోవచ్చు అని జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. నేటికీ ఆ కల, ఆశయాలు అలాగే ఉండిపోయాయి. ఇప్పటికీ మహిళలు ధైర్యంగా రాత్రిపూట బయటికి ఒంటరిగా వెళ్ళలేరు. నేటికీ వివిధ రంగాలలో మహిళలు వెనకబడి ఉన్నారు.

విద్యాధికులైనా, ఉద్యోగులైనా స్త్రీ వివక్షకు గురవుతూనే వుంది. ఇప్పుడు ఆధునిక వేధింపు ఏమిటంటే యాసిడ్ దాడులు, తన మాట వినకపోయినా, ప్రేమించకపోయినా యాసిడ్ పోసేయటమే.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jabili+March+2016**

* * *